నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 6 జనవరి 2024
SATURDAY, JANUARY 6, 2024 | HYDERABAD | పేజీలు PAGES : 8



సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో జరిగిన 'ఆలిండియా 42వ పోలీస్ ఈక్వెస్ట్రియన్ చాంపియన్‌షిప్ అండ్ మౌంటెడ్ పోలీస్ డ్యూటీ మీట్' శుక్రవారం ముగిసింది. పది రోజుల పాటు సుమారు 34 విభాగాల్లో గుర్రపు స్వారీ పోటీలను నిర్వహించారు. ఓవరాల్ చాంపియన్‌గా 'ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్' (ఐటీబీపీ) నిలిచింది.



# సబర్మతిలా.. మూసీ

నది సుందరీకరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

అధ్యయనానికి అహ్మదాబాద్ పర్యటనకు హెచ్ఎండీఏ జేసీ

4

**అహ్మదాబాద్‌లోని** సబర్మతి నది తరహాలో మూసీ పరివాహక ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇటీవల మూసీ నది సుందరీకరణపై ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష జరిపిన సీఎం రేవంత్‌రెడ్డి.. వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సుమారు 55 కి.మీ మేర మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యాలను నిర్దేశించారు. అన్ని వర్గాల ప్రజలకు అనువైన ఐకానిక్ డిజైన్ ఇందుకోసం ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. విదేశాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో నదీ పరివాహక ప్రాంతాల్లో ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టుల డిజైన్లను పరిశీలించాలన్నారు. ఆకస్మిక వరదలు వచ్చినా తట్టుకునే విధంగా వర్షపు నీటిని మూసీలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులోభాగంగా ఎంఆర్‌డీసీ ఎండీ, హెచ్ఎండీఏ జేసీ ఆమ్రపాలి రెండురోజుల పాటు అహ్మదాబాద్ పర్యటనకు వెళ్లారు. అక్కడి సబర్మతి నది తీర ప్రాంతాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన తీరు, తీసుకున్న చర్యలు, ఇతర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. **-సిటీబ్యూరో, జనవరి 5 (నమస్తే తెలంగాణ)**

## 12న నగరవ్యాప్తంగా యువజనోత్సవాలు

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాలు

8

## అవిశ్వాసాలు అందుకేనా..?

రాజకీయానికి మించి ఆర్థిక కోణంలోనే ఆరాటం

మిగిలిన ఏడాదిలో వచ్చే పనులు ఏమీ లేవనే భావన

ఇదే అదునుగా ఇల్లు చక్కబెట్టుకునే పనిలో కొందరు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు

5

## సమ్మోహనం.. అరంగేట్రం..

శుక్రవారం రవీంద్రభారతిలో కూచిపూడి నాట్య గురువులు రాజా రాధారెడ్డి, కౌసల్యారెడ్డి, యామినిరెడ్డిల శిష్యురాలు వైష్ణవి నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. అరంగ్రేటంలోనే అద్భుతంగా నర్తించిన ఆమె ప్రేక్షకుల నుంచి ప్రశంసలందుకున్నారు.

**-రవీంద్రభారతి, జనవరి 5**



## అపజయాలు వస్తే కుంగిపోవద్దు

### హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో: అపజయాలకు కుంగిపోవద్దని..మళ్లీ ప్రయత్నిస్తే.. విజయం తప్పకుండా వరిస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హోంలలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు ఇస్రో, చెన్నైలకు విజ్ఞాన యాత్రకు తీసుకొని వెళ్లి వచ్చిన సందర్భంగా శుక్రవారం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లోని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో చిన్నారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. జీవితంలో అసాధ్యానికి తావు లేదని.. ఆశయ సాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా చిన్న చిన్న పాఠశాలల్లో చదివి ఉంటారని, ఇష్టంతో చదివితే ఆ స్థాయికి చేరుకోవచ్చన్నారు.

## 61 లక్షల చలాన్లు క్లియర్

ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పెండింగ్ వసూళ్లు



సిటీబ్యూరో, జనవరి 5 (నమస్తే తెలంగాణ): పెండింగ్ చలాన్ల క్లియరెన్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన డిస్కౌంట్ అవకాశాన్ని వాహనదారులు ఉపయోగించుకోవాలని నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ సూచించారు. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో శుక్రవారం నాటికి సుమారు 61 లక్షల పెండింగ్ చలాన్ల చెల్లింపు ద్వారా రూ.39 కోట్ల వరకు వసూలైనట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీలోపు వాహనదారులు తమ చలాన్లను కట్టాలని, మరోసారి రాయితీ అవకాశం ఉండదని స్పష్టం చేశారు.